
# చనిపోయిన దొర్కా తిరిగి జీవించింది

క్రింది వాటి నుండి ఏ కార్యక్రమాన్నైనా ఎన్నుకొండి.

**ప్రార్థన :** "ప్రియమైన దేవా, అవసరతలో ఉన్న వారికి క్రియారూపకంగా ప్రేమను చూపించడానికి సహాయం చేయండి."

**అభ్యాస కార్యక్రమం:** ఒకవేళ వీలైతే ఆకలిగొన్న వ్యక్తికి ఆహారం ఇస్తున్నట్టుగాఉన్న ఈ పటానికి పిల్లలు రంగులు వేయవచ్చు.



ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి లేదా టీచర్ **అపొస్తులుల కార్యములు 9:32–42** నుండి దొర్కా కథను చెప్పాలి లేదా చదివి వినిపించాలి. మొట్టమొదటి క్రైస్తవులు పేదవారిపట్ల ఎలా శ్రద్ధ తీసుకొనేవారో ఆ కథ చెప్తుంది.

కథ చెప్పిన తర్వాత ఈ ప్రశ్నలడగండి *(ప్రతి ప్రశ్నకు జవాబు సూచించబడింది)*

- దొర్కా ఎటువంటి వ్యక్తి ? *(36వ వచనం చూడండి)*
- ఆమె మరణించినప్పుడు విశ్వాసులేం చేశారు? *(38వ వచనం)*
- ఆ గదిలో ఎవరు ఏడుస్తున్నారు? *(39వ వచనం)*
- దొర్కాను గురించి పేదవారు ఏమన్నారు? *(39వ వచనం)*
- దొర్కాను మరణం నుండి లేపకముందు అక్కడున్న వారందరిని పేతురు ఏం చేయమన్నాడు? *(40వ వచనం)*
- ఈ అద్భుతం యొక్క పర్యవసానమేమిటి? *(42వ వచనం)*

అవసరతలో ఉన్న వారికి సేవ చేయడం గూర్చి ఒక రూపకం ప్రదర్శించండి.

- ఆచరణలో అంటే నిజజీవితంలో, అవసరతలో ఉన్న వారికి నిస్సహాయులకు ఏవిధంగా ప్రేమచూపిస్తారో పిల్లలు అభినయించి చూపాలి.
- పిల్లలు క్రింది పాత్రలు ధరించాలి. ( అన్ని పాత్రలూ తప్పక అభినయించాల్సిన అవసరం లేదు. వీలైనవి చేయవచ్చు)

  **1. ఆకలిగా ఉన్న విధవరాలు.**

  **2. ఒంటరి అనాథ.**

  **3. విచారంగా ఉన్న ఖైదీ.**

  **4. అలసిపోయిన ప్రయాణీకులు.**

  **5. అనారోగ్యంగా ఉన్న పొరుగువారు.**

  **6. తప్పిపోయిన చిన్న బిడ్డ** (ఇంటికెళ్ళే దారి మర్చిపోయిన బిడ్డ)

  **7.** పైన పేర్కొనబడిన వివిధ వ్యక్తులకు సహాయం చేసే **విశ్వాసులు.**

- సమస్యలోఉన్న ప్రతి వ్యక్తి తన సమస్య ఏమిటో విశ్వాసులకు చెప్పాలి. ఒక వేళ పిల్లలకు ఎప్పుడైనా ఎక్కడైనా అటువంటి వ్యక్తులు ఎదురైతే ఏం చేస్తారో చెప్పమనండి.
- ఒక వేళ పిల్లలు మంచి ఉదాహరణలు ఇవ్వలేకపోతే క్రింది సూచనలు ఇవ్వండి.

  1. విధవరాలికి ఆహారమివ్వాలి.

  2. అనాథకు ఒక గృహం దొరికేలా చూడాలి.

  3. ఖైదీని దర్శించి, ధైర్యం చెప్పాలి.

4. ప్రయాణీకులు విశ్రాంతి తీసుకోవడానికి తగిన చోటు చూపించాలి.
5. రోగుల కొరకు ప్రార్థించి వారిపట్ల శ్రద్ధ చూపించాలి.
6. దారితప్పిన చిన్న బిడ్డను ముందు ఇంటికి తీసుకొనివెళ్ళి తర్వాత వారి ఇంటికి చేర్చడానికి ప్రయత్నించాలి.

**అపొస్తలుల కార్యములు 9:32–42** నుండి దొర్కా కథను నాటికగా ప్రదర్శించాలి.



పిల్లలు ఈ నాటికను ప్రదర్శించడానికి, ఆరాధనను నడిపించే నాయకున్ని సంప్రదించి తగిన ఏర్పాట్లు చేయండి.

- సమయం ఎక్కువగా లేకపోతే కథలో ప్రాముఖ్యతలేని విషయాలను వదిలేయండి.
- తగినంత మంది పిల్లలు లేకపోతే పెద్దల సహాయం తీసుకొండి.
- పాత్రధారులందరూ సులభంగా సంభాషణలు చెప్పేదాకా అభ్యాసం చేయండి.
- కథకుడు కథలో ఏ పాత్ర గురించి చెప్తే ఆ పాత్రధారి తన సంభాషణలు చెప్తూ అభినయించాలి.
- పెద్దపిల్లలు చిన్న పిల్లలకు సహాయం చేయాలి.
- పెద్ద పిల్లలు లేదా పెద్దవారు క్రింది పాత్రలు ధరించాలి, పేతురు, కథకుడు, దొర్కా (చేతిలో ఒక గుడ్డ, సూది దారం పట్టుకోవాలి.)
- చిన్న పిల్లలు యొప్పేలోని శిష్యులు మరియు విధవరాండ్ర పాత్రలు ధరించాలి.

**కథకుడు: అపొ.కా.9:32–42** నుండి దొర్కా కథ చెప్పి "దొర్కా విధవరాండ్రకు ఏం చెప్తుందో వినండి." అనాలి.

**దొర్కా:** "స్నేహితులారా ఈ బట్టలు నేను మీకోసమే కుట్టాను మీకవి చాలా అవసరమని నాకు తెలుసు."

**విధవరాండ్రు:** ఓ! చాలా వందనాలు దొర్కా! అవసరతలో ఉన్న వారిపట్ల నీవెప్పుడూ ఎంతో దయ చూపిస్తావు.

**దొర్కా:** తల పట్టుకొని "నాకు ఆరోగ్యం బాగా లేదు. నేను కాసేపు పడుకోవాలి." అంటూ పడుకోవాలి.

**శిష్యులు:** పేతురుతో "పేతురు! దయచేసి త్వరగా రా! దొర్కా చనిపోయింది."

**పేతురు:** పేతురు త్వర త్వరగా వస్తాడు. దొర్కా మరణించి ఉంటుంది. ఆమె చుట్టూ విధవరాండ్రు కూర్చొని ఏడుస్తుంటారు. పేతురు వారితో "మీరంతా బయటకు వెళ్ళండి." అని చెప్పి ఆమెను బ్రతికించమని దేవున్ని ప్రార్థించాలి తర్వాత "దొర్కా లే!" అనాలి.


**దొర్కా:** లేచి కూర్చుండి, చుట్టూ చూస్తుంది.

**విధవరాండ్రు మరియు శిష్యులు:** కలిసి దేవున్ని స్తుతిస్తారు.

**కథకుడు:** సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు చెప్పాలి.

ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దలకొరకు ప్రదర్శించినట్టయితే పైన ఇవ్వబడిన ప్రశ్నలను కూడా వారు పెద్దల నడగవచ్చు.

ఒక అంగీ పటం గీసి, దానిని చూస్తూ గీయమని పిల్లలకు, చెప్పండి. ఆ పటాలను వారు ఆరాధన సమయంలో పెద్దలకు చూపించి, అవసరతలో ఉన్న వారికి దొర్కా ఎలా ఇచ్చిందో ఇవి వివరిస్తాయి అని చెప్పాలి. అవసరతలో ఉన్న వారికి మనమింకే విధంగా సహాయ పడగలమో ఉదాహరణలు చెప్పమని పిల్లలనడగండి.



**కవిత:** సామెతలు 11:16,24,25 మరియు 28 వచనాలను నలుగురు పిల్లలు ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున కంఠతా చెప్పాలి.

**కంఠత వాక్యం:** మత్తయి 25:40.

పెద్ద పిల్లలు, పేదల పట్ల శ్రద్ధ తీసుకొని వారికి సహాయపడడం గూర్చి కవితలు, పాటలు, లేదా నాటికలు వ్రాయవచ్చు.

**ప్రార్ధన:** "దేవా అనాథలను గూర్చి, విధవరాండ్రను గూర్చి శ్రద్ధతీసుకోవడానికి సహాయం చేయి. నీవు వారిని ఎలా ప్రేమిస్తావో అలాగే మేం కూడా ప్రేమించడానికి సహాయం చేయి. దొర్కా వలె వారికి ఎలా సేవచేయాలో మాకు నేర్పించు."

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net